# రెండు చుక్కలు.. నిండు జీవితం

- భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో పల్స్ పోలియో
- ఐదేళ్లలోపు చిన్నారులకు చుక్కల మందు
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు


కృష్ణకాలనీ : పోలియో చుక్కలు వేస్తున్న జడ్జి రామచంద్రారావు


వెంకటాపూర్ : పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ రజితాసమ్మయ్య

నమస్తే నెట్‌వర్క్, మార్చి 3 : భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో పీహెచ్‌సీలు, పోలియో కేంద్రాల్లో అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలు వేసి చిన్నారుల నిండైన జీవితానికి బాటలు వేద్దామని, భవిష్యత్ తరాలను కాపాడుదామని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించినప్పుడే పోలియో రహిత సమాజం ఏర్పడుతుందన్నారు. ఇందులో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని పాత గ్రామ పంచాయతీ భవనంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రరావు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అలాగే పట్టణంలోనని కారల్‌మార్క్స్‌కాలనీలోని పీహెచ్‌సీలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. వారి వెంట అడిషనల్ జూనియన్ సివిల్ జడ్జి అఖిల, డీఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాదేవి, శ్రావణ్‌రెడ్డి, శ్రీదేవి, అన్వేషిణి, సీహెచ్‌వో ఓనపాకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని జీపీ ఆవరణలో ఏర్పాటు చేసిన కేంద్రంతో పాటు కాళేశ్వరం పీహెచ్‌సీలో ఎంపీపీ రాణీబాయి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డాక్టర్ రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ మాషూక్ అలీ తదితరులు పాల్గొన్నారు. టేకుమట్ల మండలం వెలిశాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేయగా, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, డాక్టర్ ఆశాజ్యోతి పాల్గొన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని జీపీ ఆవరణలో ఎంపీడీవో రామయ్యతో కలిసి ఎంపీపీ దావు వినోద పోలియో చుక్కలు వేశారు. డాక్టర్ నవత, ఎంపీటీసీలు కట్కూరి పద్మా నరేందర్, దెబ్బేట అనిల్, హెల్త్ అసిస్టెంట్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు. రేగొండ మండల కేంద్రంలో ఎంపీపీ పున్నం లక్ష్మి చిన్నారులకు పోయో చుక్కలు వేశారు. ఆమె వెంట డాక్టర్ హిమబిందు, వైద్య సిబ్బంది ఉన్నారు. మల్హర్ మండలంలో 1500 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ రాజు తెలిపారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మలహల్‌రావు, డాక్టర్ అవినాషిణి తదితరులు పాల్గొన్నారు. గణపురం మండల కేంద్రంతో పాటు చెల్పూర్ పీహెచ్‌సీల పరిధిలో పల్స్ పోలియో విజయవంతమైనట్లు వైద్యాధికారులు అనూష, స్వాతి తెలిపారు. కాటారం మండలంలో 35 బూత్‌ల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక పేర్కొన్నారు. మొగుళ్లపల్లి మండలంలో 3,341 మంది చిన్నారులకు 3,275 మందికి పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ యార సుజాతా సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ములుగు జిల్లాలో..**

జిల్లాలోని పలు మండలాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. కన్నాయిగూడెం మండలంలోని పీహెచ్‌సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం 23 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ నర్సక్క–రాంబాబు, డాక్టర్ అభినవ్, హెల్త్ ఎడ్యుకేటర్ తిరుపతయ్య, హెల్త్ సూపర్‌వైజర్ రమణకుమారి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఓంప్రకాశ్, ఏఎన్ఎం కవిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఏటూరునాగారం మండలంలోని గ్రామ గ్రామాన ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టారు. జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, వైద్యులు, సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీల పరిధి హెల్త్ సబ్ సెంటర్లు, జీపీలు, పాఠశాలల వద్ద వైద్య సిబ్బంది పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి, ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమాల్లో వైద్యులు యమున, వేణు, శైలజ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్ వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలం పస్రాలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు, డాక్టర్ చంద్రకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వాజేడు మండలంలో డాక్టర్లు కొమురం మహేందర్, రహేల్, మధుకర్, జ్ఞానస, హెల్త్ సూపర్‌వైజర్ కోటిరెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. వెంకటాపురం (నూగూరు) మండలంలో జడ్పీటీసీ పాయం రమణ, డాక్టర్ భవ్యశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలంలో ఎంపీపీ రజితా సమ్మయ్య సీహెచ్‌వో సదానందం, పుష్ప కుమారి, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కన్నాయిగూడెం : చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ సమ్మక్క


మహదేవపూర్ : పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ రాణీబాయి


చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న అప్పయ్య

## 95 శాతం మందికి పోలియో చుక్కలు

**డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య**

ములురూరల్: జిల్లాలో మొత్తం 95 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలను వేసినట్లు డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. జిల్లాలో 312 కేంద్రాల ద్వారా 15 వైద్య బృందాలతో చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేసినట్లు వివరించారు. 22891 మంది చిన్నారులు టార్గెట్ కాగా, జిల్లాలో మొత్తం 21872 మంది ఉన్నారన్నారు. దీనిలో ఆదివారం మొదటి రోజు 20867 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు.

## ప్రశాంతంగా ఎంజేపీ గురుకుల ఎంట్రెన్స్

భూపాలపల్లి రూరల్, మార్చి 3 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే (ఎంజేపీ) గురుకుల పాఠశాలల అర్హత పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) ఎన్ రాంకుమార్, కన్వీనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాల, శ్రీ చైతన్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తేజస్విని జూనియర్ కళాశాల, భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాగా, 1070 మంది విద్యార్థులకు 976 మంది పరీక్ష రాశారని, 94 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలను జిల్లా ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి తనిఖీ చేసినట్లు వారు పేర్కొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు

భూపాలపల్లి రూరల్, మార్చి 3 : భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగ తి చదువుతున్న విద్యార్థులకు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సభ్యులు కంటి అద్దాల ను ఆదివారం అందజేశారు. ఇద్దరు విద్యార్థులు కంటి చూపు సమస్యతో బాధపడు తున్నారని, వారికి త్వరలో పదో తరగతి వార్షిక పరీక్షలున్నాయని వారు సరిగా చదవలేక పోతున్నారని హెచ్ఎం ఫౌండేషన్ సభ్యులకు తెలిపారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి కంటి డాక్టర్‌తో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కంటి అద్దాలు అందజేస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సభ్యులు

## జీరో కరెంట్ బిల్లు అందజేసిన ఎమ్మెల్యే

గణపురం, మార్చి 3 : మండలంలోని చెల్పూర్‌లో 200 యూనిట్లలోపు విద్యుత్ లబ్ధిదారులకు జీరో బిల్లును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే మరో రెండు పథకాలు అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కావటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా పాల్గొన్నారు.


లబ్ధిదారులకు జీరో కరెంట్ బిల్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎస్సార్

## ప్రభుత్వం రూ.50లక్షల పరిహారం అందించాలి

ములుగు రూరల్, మార్చి 3 : వెంకటాపూర్ మండలం జవహర్‌నగర్ వద్ద ఉన్న టోల్‌ప్లాజా పైనుంచి పడి మృతి చెందిన ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన సంగు కల్యాణ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల పరిహారం అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం డిమాండ్ చేశారు. ఆదివారం ములుగులోని పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పేద కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కల్యాణ్ మృతిపై ఎస్పీ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాడి రామరాజు, జిల్లా కార్యదర్శి రవీంద్రచారి, కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వదంతులను నమ్మొద్దు

**సింగరేణి ఇన్‌చార్జి జీఎం వెంకటయ్య**

భూపాలపల్లి రూరల్, మార్చి 3 : పరీక్షకు హాజరైన అభ్యర్థులు ప్రతిభను నమ్ముకోవాలని, ఎలాంటి వదంతులు నమ్మొద్దని సింగరేణి భూపాలపల్లి ఏరియా ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని సింగరేణి పాఠశాలలో భూపాలపల్లి ఏరియాలో ఖాళీగా ఉన్న 12 సర్వే మజ్దూర్ పోస్టులకు రాత పరీక్ష జరిగింది. ఈ కేంద్రాన్ని ఆయన సందర్శించి పరీక్ష జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే మజ్దూర్ పోస్టుకు 204 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, పరీక్షకు 171 మంది హాజరయ్యారని తెలిపారు. అభ్యర్థుల మెరిట్ లిస్టును ప్రకటించి నియామక పత్రాలు అందజేస్తామని వెంకటయ్య తెలిపారు. ఆయన వెంట ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, డీజీఎం రాజగోపాల్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవి, డీవైపీఎంలు రాజు, శ్యామ్ ప్రసాద్ తదితరులున్నారు.


పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న వెంకటయ్య

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
I, SYED SAJID, S/o. SYED SADIQ (New Name), previously called SYED SAJED, S/o. SYED SADIQ (Old Name), R/o. 9-68, Vill. Tatikonda, Mdl. Ghanpur (Station), Dist. Jangaon(New), Warangal (Old), T.S., India. and solemnly declare

**HMDA & RERA PLOTS**



★3-5 సంవత్సరాలలో Future City భువనగిరిలో 200 ఎ|| AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565


అవార్డు అందుకుంటున్న నవీన్‌రావు

## నవీన్ రావుకు సేవారత్న అవార్డు

కాటారం: మండలంలోని రేగులగూడెం జీపీ పరిధి దేవరాంపల్లికి చెందిన మాజీ సర్పంచ్ న వీన్‌రావుకు జాతీయ స్థాయి సేవారత్న అవార్డు లభించింది. ఈ మేర కు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహి త్య అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు రాధాకృష్ణ, సినీ డైరెక్టర్ ప్రేమ్‌రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం అవార్డును నవీన్‌రావుకు అందజేశారు.

## రామప్పలో సండే సందడి

వెంకటాపూర్, మార్చి 3 : మండలంలోని పాలంపేటలో రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి 10 వేల మంది పర్యాటకులు, మేడారం భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విని ఆనందం వ్యక్తం చేశారు. ఆలయంలో ఉత్సాహంగా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగారు. అనంతరం రామప్ప సరస్సులో బోటింగ్ చేశారు.


ఆలయంలో విద్యార్థుల సందడి

# వన్యప్రాణి మాంసం స్వాధీనం

**ఇద్దరిపై కేసు నమోదు**

మహదేవపూర్, మార్చి 3 : మండలంలోని సూరారం గ్రామంలో వన్యప్రాణి మాంసాన్ని అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండల అటవీశాఖ అధికారి కమల తెలిపిన వివరాల ప్రకారం సూరారంలో ప్రధాన రహదారిపై శనివారం సాయంత్రం పోలీసులు తనిఖీలు చేస్తుండగా గ్రామానికి చెందిన మాదోట సురేశ్ వద్ద దుప్పి (సుమారు ఒక కేజీ) మాంసాన్ని గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. అక్కడికి చేరుకున్న అటవీ శాఖ బీట్ అధికారి కృపాకర్, సెక్షన్ అధికారి వరణ్ విచారణ చేపట్టగా అదే గ్రామానికి చెందిన కుంభం రమేశ్ దుప్పి మాంసాన్ని సురేశ్‌కు విక్రయించినట్లు తేలింది. దీంతో వైల్డ్ లైఫ్ యాక్ట్ కింద వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్‌వో కమల తెలిపారు. కాగా కుంభం రమేశ్ పరారీలో ఉన్నాడని, పట్టుబడిన నిందితుడిని కోర్టుకు తరలించనున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మాంసాన్ని వైద్య పరీక్షల నిమిత్తం వెటర్నరీ వైద్యులకు అప్పగించినట్లు తెలిపారు. తదుపరి దానిని సీసీఎండీకి తరలించనున్నట్లు కమల వెల్లడించారు.


అధికారులు స్వాధీనం చేసుకున్న వన్యప్రాణి మాంసం

# 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**రెండు డీసీఎంలు సీజ్.. ఇద్దరిపై కేసు**

మహదేవపూర్, మార్చి 3 : మండల కేంద్రం గుండా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న రెండు డీసీఎం వ్యాన్‌లను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాల గ్రామానికి చెందిన కావటి రాజు, మొగుళ్లపల్లికి చెందిన గట్టు శ్యాం కరీంనగర్ నుంచి మహదేవపూర్ మీదుగా మహారాష్ట్రలోని సిరొంచకు రెండు డీసీఎంలలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని గ్రామానికి చెందిన యువకులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే మండల కేంద్రంలోని కొమురం భీం విగ్రహం ప్రధాన రహదారి వద్ద వారు సిబ్బందితో కలిసి తనిఖీ చేసి 300 క్వింటాళ్ల బియ్యం, రెండు డీసీఎంలను సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు డీటీ కృష్ణ తెలిపారు. నిందితులపై 6ఏ కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.


డీసీఎంలను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

# పూజారులుగా ముదిరాజ్‌లను నియమించాలి

**మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్**

ములుగు రూరల్, మార్చి 3 : గట్టమ్మ దేవాలయం వద్ద ముదిరాజ్ కులస్తులను పూజారులగా నియమించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం జాకారంలో ముదిరాజ్ పూజారుల సేవా పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడు ఈడ్ల చేరాలు అధ్యక్షతన మాజీ సర్పంచ్ రమేశ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ 1953లో గట్టమ్మ దేవాలయం ఏర్పాటు చేసి తమ కుల పూజారులు నిర్వహించే వారని తెలిపారు. ఈర్ల చేరాలు, దండబోయిన రఘుపతి పేర్ల మీద ఫిబ్రవరి 15న ముదిరాజ్‌లే పూజారులు అని కోర్టు తీర్పు ఇచ్చిన కాపీలను రాష్ట్ర రెవెన్యూ డిపార్టుమెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ములుగు కలెక్టర్, ఆర్డీవోలకు పంపించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గట్టమ్మ దేవాలయంలో ముదిరాజ్ పూజారులగా నియమించాలని డిమాండ్ చేశారు. నాయకులు నీరటి రాజు, అచ్చునూరి కిషన్, చిరంజీవి, సమ్మలు, కొమురయ్య, రమేశ్, మల్ల య్య, జనార్దన్, ఐలయ్య, సునీత, కేత, కవిత, కుమార్, రుద్రవీణ, లలిత, స్వరూప, సాగర్, శ్రీను, శంకర్, వెంకన్న, యాదగిరి, సాంబయ్య, రమేశ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న ముదిరాజ్ కులస్తులు


పెద్దంపల్లిలో పోసిన సీసీ రోడ్డు

## పెద్దంపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**'నమస్తే' కథనానికి స్పందన**

టేకుమట్ల, మార్చి 3 : మండలంలోని పెద్దంపల్లిలో సీసీ రోడ్డు పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. 'కంకర పోసి వదిలేశారు' అనే శీర్షికతో నమస్తే తెలంగాణలో శనివారం కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కాంట్రాక్టర్‌తో ఆదివారం రోడ్డు పనులు ప్రారంభించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ 20 రోజులుగా కంకరతో ఇబ్బంది పడుతున్న తమకు ఉపశమనం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

## సంత్ సేవాలాల్ జయంతి

కాటారం, మార్చి 3 : శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గారెపల్లికి చెందిన బంజారలు పూజలు చేసి నైవేద్యం వండి సహపంక్తి భోజనం చేశారు. బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రమేశ్‌నాయక్, నాయకులు ఆరోగ్యానాయక్, లక్ష్మణ్‌నాయక్, ప్రతాప్‌నాయక్, రాములునాయక్, హరినాయక్, సమ్మయ్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మంగపేట, మార్చి 3 : మండలంలోని నర్సింహసాగర్ పంచాయతీ పరిధి శనగకుంటలో పెద్దల దేవేందర్‌కు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లో దగ్ధమైంది. స్థానికుల కథనం ప్రకారం.. దేవేందర్ కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. ఇంట్లోని బీరువా, బియ్యం, దుస్తులు, ఇతర వస్తు సామగ్రి దగ్ధమై రూ.2 లక్షల ఆస్తి నష్టం జరిగింది. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేశారు.


కాలిపోయిన ఇల్లు

## ఉచిత బస్సులు ఏర్పాటు చేయండి : కలెక్టర్

భూపాలపల్లి రూరల్, మార్చి 3 : షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ సంక్షేమం, పోలీస్, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు హైదరాబాద్ వెళ్లేందుకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లా నుంచి 65 మంది అభ్యర్థులు వివిధ పోస్టులకు ఎంపికయ్యారని, సోమవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సీఎం నుంచి నియామక పత్రాలు అందుకుంటారని ఆయన తెలిపారు. అభ్యర్థులు హైదరాబాద్ వెళ్లేందుకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని, వాటికి ఫ్లెక్సీలు కట్టాలన్నారు. తిరిగి అభ్యర్థులు క్షేమంగా ఇల్లు చేరే వరకు పర్యవేక్షణ చేయాలని, ప్రతి బస్సుకు లైజన్ అధికారులను ఏర్పాటు చేయాలన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న అభ్యర్థులు ముందుగానే జిల్లా కేంద్రానికి చేరుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

## ఇసుక లారీలతో ట్రాఫిక్ జామ్

వెంకటాపురం (నూగూరు) మార్చి 3 : మండల పరిధిలోని కుక్కతొర్రెవాగు సమీపంలో రోడ్డు పక్కన భారీ సంఖ్యలో ఇసుక లారీలను పెట్టడంతో ఆదివారం ట్రాఫిక్ జామ్ అయ్యింది. వీరభద్రవరం ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తరలించేందుకు ఆదివారం అధిక సంఖ్యలో ఇసుక లారీలు వచ్చాయి. లారీలు ఇసుక ర్యాంప్‌లోకి వెళ్లకుండా లారీ డ్రైవర్లు రోడ్డు పక్కన పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ జామ్ అయింది. ఘటనా ప్రాంతానికి పోలీసులు చేరుకొని ట్రాఫిక్‌ని క్లియర్ చేశారు.

## మసీదు కమిటీ అధ్యక్షుడిగా అంకూస్

ములుగు రూరల్, మార్చి 3 : మండలంలోని కాసిందేవిపేట మసీదు కమిటీ అధ్యక్షుడిగా ఎండీ అంకూస్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎండీ సంజాన్, కార్యదర్శిగా ఎండీ సిరాజ్, సభ్యులుగా ఎండీ అక్బర్, లియాకత్ అలీ, మౌలానా, వదార్, అజార్, రహీమ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రజాక్, రహీమ్, నషీరుద్దీన్, రాజాహుస్సేన్, అబ్బాస్, ఇబ్రహీమ్, ఉస్మాన్, అక్బర్, రంజాన్, అంజిత్, రఫి, అకీమ్, చాంద్‌పాషా, రహీమ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి క్రీడా పోటీలు

ములుగు రూరల్, మార్చి 3 : ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ ఇండోర్ స్టేడియంలో నేడు, రేపు మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 4న చెస్, క్యారమ్స్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్, 5న షటిల్, టెన్నికాయిట్, అంత్యాక్షరి, టగ్ ఆఫ్ వార్ ఉంటుందని వెల్లడించారు. మహిళా ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనేందుకు 8790050058, 9949638724 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను 7న ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

ఏటూరునాగారం, మార్చి 3 : ఐటీడీఏలో నేడు(సోమవారం)గిరిజన దర్బార్ నిర్వహించనున్నట్లు ఏపీవో వసంతరావు తెలిపారు. మేడారం జాతర సందర్భంగా ఐటీడీఏలో గిరిజన దర్బార్ నిలిపివేశారు. జాతర ముగిసినందున గిరిజన దర్బార్‌ను పునః ప్రారంభించనున్నారు. ఐటీడీఏకు కొత్త పీవోగా చిత్రా మిశ్రాను నియమించిన విషయం తెలిసిందే. సోమవారం నిర్వహించే గిరిజన దర్బార్‌లో పీవో పాల్గొంటారని ఏపీవో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు దర్బార్ ప్రారంభం అవుతుందన్నారు. గిరిజన దర్బార్‌కు సంబంధించిన అధికారులంతా తప్పకుండా హాజరు కావాలని ఏపీవో తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గణపురం, మార్చి 3 : మండలంలోని కొండాపూర్‌కు చెందిన మామిడి పవన్‌కుమార్ ఇటీవల మృతి చెందగా అతడి కుటుంబానికి ఆదివారం మెపా ఆధ్వర్యంలో రూ. 41,116 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమలో రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్, కార్యదర్శి రేగుల మొగిలి, జిల్లా అధ్యక్షుడు పుట్ట తిరుపతి, ప్రధాన కార్యదర్శి కౌటం రమేశ్, నాయకులు పరమేశ్వర్, రమేశ్, దశరథం, నరేశ్, బాబురావు, ప్రవీణ్, శ్రీధర్, రంజిత్, అరుణ్, జోడు ఈశ్వర్, చాడ కృష్ణస్వామి, జోడు ప్రదీప్, రవి, స్వామి, సాంబయ్య, తాళ్ల రవి పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మెపా నాయకులు

# మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

టేకుమట్ల, మార్చి 3: మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని ఎస్సై గట్ల సుధాకర్ పిలుపునిచ్చారు. మండలంలోని వెలిశాలలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. 'మీ కుటుంబం ఎదురు చూస్తున్నది.. ఊరు రమ్మంటున్నది.. మావోయిస్టులు లొంగిపోయి ప్రభుత్వం అందించే పునరావాసం పొందాలి' అనే ఫ్లెక్సీలను గ్రామంలో ఏర్పాటు చేశారు. బంధు మిత్రులు ఈ విషయాన్ని మావోయిస్టులకు చేరవేయాలని, వారు లొంగిపోయి స్వేచ్ఛగా జీవించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

**కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడాలి**

వెంకటాపూర్ : మావోయిస్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి జన జీవన స్రవంతిలో కలవాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, నల్లగుంట, లక్ష్మిదేవిపేట, భూర్గుపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో మావోయిస్టుల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మావోయిస్టులు తమ తల్లిదండ్రుల కోసం అడవి బాట వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన పిలుపునిచ్చారు.

ములుగు రూరల్: మావోయిస్టులు కాలం చెల్లించిన సిద్ధాంతాలను వదిలి జన జీవన స్రవంతిలోత కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఎస్సై వెంకటేశ్వర్ అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద మావోయిస్టులు లొంగిపోవాలని కోరుతూ పోస్టర్లను అంటించారు. కుటుంబం ఎదురు చూస్తుందని, ఊరు రమ్మంటుందని, పోలీసుల ఎదుట లొంగిపోయిన వెంటనే ప్రభుత్వ పునరావాసం కల్పిస్తుందని ఆయన తెలిపారు.


టేకుమట: పోలీసులు ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీ


ములుగు రూరల్ : మాట్లాడుతున్న సిబ్బంది